లారీని

అడ్డగించి..

సెల్‌ఫోన్ల దోపిడీ



3

ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం । 13 । జూలై । 2025 పేజీలు 5



వేరుసెనగ, కొబ్బరినూనె, పొద్దుతిరుగుడు

5

నూనెల వినియోగం ఎక్కువ

వేరుశెనగ నూనెలో పామోలిన్

పొద్దుతిరుగుడులోనూ పామోలిన్, రిఫైన్డ్‌కాటన్ సీడ్ ఆయిల్ మిశ్రమం

ప్రజల ప్రాణాలతో చెలగాటం

అధికారుల తనిఖీలేవి?

యథేచ్ఛగా మార్కెట్లోకి..

# కల్తీ ఆయిల్‌కు..

# కామారెడ్డి అడ్డా?

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**నిజామాబాదు ఆర్ సి ప్రజాజ్యోతి** అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ నిజామాబాద్...నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి మాట్లాడుతూ స్థానిక సంస్థలు బీసీలకు42 % రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి ఆర్మూర్ యొక్క ఇన్చార్జ్ ప్రొద్దుటూరువినయ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన శ్రీరామ్ మహిపాల్ చారి. అలాగే బీసీల రిజర్వేషన్లు బీసీలు మరియు విశ్వకర్మలు వినియోగించుకొని స్థానిక సంస్థల్లో విశ్వకర్మలు సత్తా చాటి ప్రభుత్వం చేసిన బీసీ రిజర్వేషన్లకు ప్రతిఫలంగా గెలుపును బహుమతిగా ఇవ్వాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది విశ్వకర్మలు అందరూ స్థానిక సంస్థలు పోటీలో నిలవాలని అలాగే అఖిల భారత విశ్వకర్మ మహాసభ తరపున సాహ సహాయ సహకారాలు పూర్తిగా ఎల్లవేళలా అందిస్తామని ఈ సందర్భంగా జరిగింది అఖిల భారత విశ్వకర్మహాసభ నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ చారి.



## వేంకటేశ్వర స్వామి ఆలయంలో

# అన్నదానం

**బోధన్ జూలై 12.(ప్రజాజ్యోతి)** బోధన్ పట్టణం వెంకటేశ్వర కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాటాపూర్ గ్రామానికి చెందిన అబ్బ గోని లక్ష్మీనర్సయ్య గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.



## ఆలిండియా బంజారా సేవా సంఘం ఎడపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

**బోధన్ జూలై 12(ప్రజాజ్యోతి).** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో అల్ ఇండియా బంజారా సేవ సంఘం మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.. ఈ ఎన్నిక జిల్లా పర్యవేక్షకుడు తరాచంద్, మండల ఎన్నికల అధికారి మున్య నాయక్ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో వడ్డేపల్లి గ్రామంలోని జగదాంబ మాత సేవాలాల్ మహరాజ్ ఆలయంలో బంజారా సభ్యులతో సమావేశమై, నూతన కమిటీని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మండల ఎన్నికల అధికారి మున్య నాయక్ మాట్లాడుతూ, ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల బంజారా సభ్యులతో సంప్రదించి ఈ ఎన్నికలు నిర్వహించామని, బంజారా సోదరుల మధ్య ఐక్యత బలపడేలా, అభివృద్ధి దిశగా కృషి చేయాలనే లక్ష్యంతో ఈ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మెగావత్ గంగాధర్ మాట్లాడుతూ, తనపై చూపిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ తమ సంఘాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మనస్ఫూర్తిగా పని చేస్తానని తెలిపారు. జిల్లా కమిటీతో పాటు, తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బంజారా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణాలు వేగిరం

### అధికారులను ఆదేశించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



ధర్పల్లి, జులై12(ప్రజా జ్యోతి) మండలం కేంద్రంతోపాటు గ్రామాలలో శనివారం నాడు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పర్యటించారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవటం వలన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మొదటి విడతలో 1 లక్ష రూపాయలు తమకందాయని లబ్ధిదారులు ఎమ్మెల్యేతో తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం అయ్యేలా అధికారులు చొరవ చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇతర పార్టీల నుండి 15 మంది యువకులు ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి యువకులు పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు చేస్తుందని ఆయన చెప్పారు. పేదవాళ్ల కోసం సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప, అభివృద్ధి ఏమి చేయలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఎంపీడీవో రాజేష్, మండల అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చేలిమెల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, సుభాష్, సురేందర్ గౌడ్, గాదరి పోతన్న, చెలిమెల శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పలకరింపు

**కమ్మర్ పల్లి జులై 12,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పరార్శించారు బషీరాబాద్ గ్రామానికి చెందిన చిలివేరి చిన్న గంగారం ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదే బషీరాబాద్ గ్రామానికి చెందిన డిష్ శ్రీకాంత్ వాళ్ల అమ్మ గంగుబాయి ఇటీవల ఆనారోగ్యంతొ మరణించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చాడం జరిగింది కోన సముందర్ గ్రామానికి చెందిన గణేష్ వల్ల నాన్న లక్ష్మీరాజారం ఇటీవల గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిసె అంజమ్మ భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిని పరామర్శించి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. కోన సముందర్ గ్రామానికి చెందిన అజీజ్ పొట్టకూటి కోసం గల్ఫ్ దేశం దుబాయ్ వెళ్లి అక్కడ మరణించారు. ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రభుత్వం తరపున ఇచ్చే 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా కృషి చేస్తానని తెలపడం జరిగింది. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శ

**ఇందల్వాయి, జులై 12 ప్రజా జ్యోతి :** ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దామ నడిపి గంగారం గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో శనివారం రోజు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శించడం జరిగింది. ఆయన కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని అన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో ఛైర్మన్ నోముల మోహన్ రెడ్డి అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నల్లవెల్లి గ్రామానికి చెందిన బొల్లారం గంగారం అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు ఉంటానని ఆయన అన్నారు. ఆయన వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ నియోజకవర్గం యూత్ నాయకులు నరేష్, రూరల్ నియోజవర్గం యూత్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్, ఇందల్వాయి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, నల్లవెల్లి సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నల్లవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్

**కమ్మర్ పల్లి జులై 12,ప్రజా జ్యోతి.** ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ డబ్బులను మంజూరు చేసిన సందర్భంగా మరియు ఇందిరా జీవిత బీమా పరిహారం అందజేసినందుకు కమ్మర్పల్లి ఐకెపి మహిళలు సిబ్బంది బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని శనివారం ప్రజా నిలయంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజానీలయానికి విచ్చేసిన మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఇందిరా బీమా లబ్ధిదారులు ఐకెపి సిబ్బందిని ఉద్దేశించి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉందని భవిష్యత్తులో మరెన్ని సంక్షేమ పథకాలను మహిళలకు అందించే లక్ష్యంతో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ , ఇందిరా ప్రమాద బీమా, రుణ బీమా మరియు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ఇందిరా మహిళా శక్తికి ఆంటీల ఏర్పాటు ఆర్టీసీ బస్సుల కేటాయింపు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తోపాటు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిని అందజేయడం ఉచిత బస్సు సౌకర్యం గృహలక్ష్మి కింద ఉచిత విద్యుత్ సౌకర్యం వంటి ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఏకంగా ఇందిరా మహిళా శక్తి పేరుతో ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేపడుతోందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కమ్మర్ పల్లి ఏపిఎం కుంట గంగాధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మహిళా సంఘాలకు బీమా సౌకర్యం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పదిలక్షల ప్రమాద బీమా మరియు రెండు లక్షల వరకు రుణ బీమా సౌకర్యం కల్పించిందని అన్నారు ఇందులో భాగంగా కమ్మర్పల్లి మండలంలో మరణించిన ముగ్గురు మహిళల కుటుంబీకులకు 10 లక్షల చొప్పున 30 లక్షల పరిహారం ఖాతాలో జమ కావడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలెపు నరసయ్య కమ్మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి కమ్మర్పల్లి మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమల కార్యదర్శి వాసవి కోశాధికారి రోజా రాణి సీసీలు పీరియా భాగ్యలక్ష్మి అలేఖ్య వివోఏలు మహిళలు పాల్గొన్నారు.

## విరాళాలకు ఆహ్వానం



**రాజంపేట జూలై 12 (ప్రజా జ్యోతి):** రాజంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన ముఖద్వారం, ప్రహరీ గోడల పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గతంలో పాతబడిన గోడలు కూలిపోవడంతో భక్తుల భద్రత కోసం వెంటనే చర్యలు తీసుకుని నిర్మాణ పనులు ప్రారంభించినట్లు శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం అనేక భక్తులు ఇప్పటికే విరాళాలను అందిస్తున్నారని, అయినప్పటికీ పనులను మరింత వేగవంతం చేయడానికి మరిన్ని విరాళాలు అవసరమని పేర్కొన్నారు. భక్తులు ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు సౌకర్యాల ద్వారా కూడా తమ సహకారాన్ని అందించవచ్చని సమితి సూచించింది. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత సుందరంగా, సురక్షితంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం, అని సమితి ప్రతినిధులు తెలిపారు. విరాళాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ?? జుక్కంటి శ్రీనివాస్ రెడ్డి %- 86072 26877 ??% కుంభాజీ నరేష్ చారి %-% 99514 32589, ఈ పవిత్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని సేవా సమితి భక్తులను కోరుతోంది.



## వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కు సన్మానం

**రామారెడ్డి జూలై 12 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి కాంసెన్సీ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ,క్యాంప్ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమీక్ష సమావేశంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేన్ కు మర్యాదపూర్వకంగా ఘనంగా రామారెడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుఫ్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తూర్పు రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినాను.. రైతునై పెరిగినాను..

**రాజంపేట జూలై 12 (ప్రజా జ్యోతి)** పంటలు ఎండిపోతున్నాయి... వానలు లేక పత్తి నారు మాడిపోతుంది... ఏదో రూపంలో కష్టపడి పండించిన దానికి న్యాయం దక్కడం లేదు. ఇలాంటి వేదనను ఓ అన్నదాత గళంలో గలగల పెడుతూ పాట రూపంలో తన కష్టం, బాధను బయటపెట్టాడు. ఆకు కూరలు అమ్మడానికి వచ్చిన రైతువద్ద ఒకరు పది రూపాయలకే ఉంటే కూరకు 5 రూపాయల బేరం పెట్టిన సందర్భంలో ఆయన ఆవేదనతో పాడిన పాట ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రైతు పాడిన పాటలోని పదాలు ప్రతి పాఠకుడిని ఆలోచింపజేస్తున్నాయి: రైతు పాట: పుట్టినాను రైతునయ్యి పెరిగినాను...
రాయినయ్యి పుడితే రంది లేకుంటుండు నయ్యా... పత్తి పంట నేను వేస్తే మిత్తి కన్నా ఎళ్ళలే... ఏమి బతుకు, ఏమి బతుకు...
మిర్చి పంట నేను వేస్తే ఖర్చులు అన్న రాలే...
ఏమి బతుకు, ఏమి బతుకు...
ఈ రైతు బతుకు నేను బతకను... పల్లేరు కాయాల్లో, పలుగురాళ్ల చేలల్లో, పాములు, తేళ్ళల్ల తిరిగి, ఎద్దునాడ ఎద్దునై, వానగుంట నీళ్లు తాగి, ముళ్లకంచా ఎక్కిదూకి, గడ్డి మోపే గొంగడాయే, పెంటగడ్డ పక్కల యే... తూ నీ యమ్మ ఏమి బతుకు... రైతు బతుకు...పాటకు స్పందించిన నెటిజన్లు ఇది మా బతుకుకు అద్దం అంటూ కామెంట్లు పెడుతున్నారు. వర్షాభావంతో పత్తి, మిర్చి పంటలు పూర్వం మాదిరి రావడం లేదని, నారు ఎండిపోవడంతో రైతులు విరిగి పడిపోతున్నారని వాపోతున్నారు.



# లారీని అడ్డగించి.. సెల్‌ఫోన్ల దోపిడీ



**కామారెడ్డి ప్రతినిధి జూలై 12. ప్రజాజ్యోతి** సెల్ ఫోన్ లోడ్ తో వెళ్తున్న లారీ దారి దోపిడికి గురైన సంఘటన కామారెడ్డి జిల్లా మండలం టేక్రియాల్ బైపాస్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది.పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదు నుంచి నిజామాబాద్ వైపు సెల్ ఫోన్ లోడ్ తో వెళ్తున్న లారీని బైక్ పై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ముఖానికి కర్చీఫ్ లు ధరించి వచ్చి లారీ డ్రైవర్ ను బెదిరించి లారీలోంచి సుమారు 4 లక్షల విలువ చేసే సెల్ ఫోన్లను దుండగులు ఎత్తుకెళ్లారు. దీంతో ఒక్కసారిగా లారీ డ్రైవర్ భయాందోళనకు గురయ్యాడు. అనంతరం బాధితుడు స్థానిక దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. లారీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దేవునిపల్లి ఎస్సై రంజిత్ తెలిపారు. గత కొద్ది నెలల క్రితం ఇదే ప్రాంతంలో కారును వెంబడించి కారులోని వ్యక్తులపై దాడి చేసి ల్యాప్ టాప్,నగదును ఎత్తుకెళ్లారు.జాతీయ రహదారిపై నిత్యం రద్దీగా వెళ్లే వాహనాలు ప్రయాణిస్తున్నప్పటికీ దుండగులు ఈ విధంగా వాహనదారులపై దాడులకు పాల్పడుతూ ఉండడంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ పెంచాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం

**-కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం**

**-మండల కాంగ్రెస్ నాయకులు**



**నాగిరెడ్డిపేట్,జులై12(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ పార్టీ నిర్ణయం సాహసోపేతమైనదని నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన హామీమేరకు కట్టుబడి,కులగణన చేసిందని క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం యావత్ బీసీలు స్వాగతించే అంశమన్నారు.2018 పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేసిన ప్రకటనను సామాజిక విప్లవానికి నాందిఅని అన్నారు.బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇదే నిదర్శనమన్నారు ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన “జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి” అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రజా పాలనలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు తెలంగాణ సమాజం, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం, సామజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి,ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,కో ఆర్డినేటర్ కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి,యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,నాయకులు ఫారూఖ్ సాబ్,శేఖర్,సాయాగౌడ్,షాహీద్ పాషా శివకుమార్,కిష్టాఫర్,హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే



**కామారెడ్డి ప్రతినిధి జూలై 12. ప్రజాజ్యోతి** మాచారెడ్డి మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మాచారెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.సబ్బండవర్ణాల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ నౌశిలాల్ నాయక్ మాట్లాడుతూ. సబ్బండ వర్ణాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పని చేస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రివర్గంతో పాటు, పార్టీ అధ్యక్షున్ని బీసీ వర్గానికి కేటాయించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకుందని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సొంతింటి కలను నెరవేరుస్తూ పేదల గుండెల్లో నిలిచిపోయిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో మహిళలను కించపరుస్తూ మంత్రివర్గంలో ఒక పదవి కూడా ఇవ్వని నియంత ప్రభుత్వం కేసీఆర్ అని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్వేచ్ఛకు మారుపేరని అన్నారు. దొరల పాలనలో సబ్బండ వర్ణాలు అణిగిపోయాయని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రక్రియను కామారెడ్డి లోని షబ్బీర్ అలీ ఇంట్లో ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికల హామీలో భాగంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. అమలును జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు దయ్యాలు వేదాలను వల్లించినట్లు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పిన బి.ఆర్.ఎస్ కు బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ ప్రతిపక్ష హెూదాను కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునావత్ గణేష్ నాయక్, యూత్ అధ్యక్షులు రాజిరెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, బన్సీ లాల్ నాయక్, రావుల ప్రభాకర్, ఎన్ ఎస్ యు అధ్యక్షులు బద్రి, సదర్ నాయక్, సతీష్, సంజీవ్ కుమార్, తిరుపతి, రవి, రవీందర్, ప్రకాష్,బన్సీ పాల్గొన్నారు.

## కుటుంబ పోషణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజా జ్యోతి జూలై (13) బిక్కనూర్** జాతీయ కుటుంబ పోషణ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిక్కనూర్ తాసిల్దార్ సునీత కోరారు. బడుగు వర్గాల ప్రజల కోసం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారిబాధితులకు 20.000 వేలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తెల్ల రేషన్ కార్డు ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## అటవీ ప్రాంతం...అన్యాక్రాంతం !



### ఆగని చెట్ల నరికివేత

**ఎల్లారెడ్డి, జులై 12,(ప్రజా జ్యోతి)** రాష్ట్ర సర్కార్ అడవులను పెంచి సంరక్షించాలని, ఒక వైపు వనమోహెూత్సవాలను నిర్వహిస్తూ...మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతోంది... మరో వైపు అటవి ప్రాంతంలో అధికారులు ఎవరూ రారులే అనే ధైర్యంతో చెట్లను నరికి...సాగు భూములుగా మార్చే పనిలో అక్రమార్కులు నిమగ్నమయ్యారు... ఇదెక్కడో కాదు , కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామ బీట్ పరిధిలోని రత్నాపూర్ గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో జరుగుతోంది ఈ తంతు... గత రెండు మూడు రోజులుగా అటవి అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ అటవీ ప్రాంతంలో తిరిగి పరిశీలిస్తున్నారు. కానీ అడవి ప్రాంతంలో చెట్లు నరికివేత కొనసాగు తూనేవుంది...దీన్ని బట్టి చూస్తే ఆ అటవి ప్రాంతంకు సంబంధించిన అటవి అధికారులు కబ్జాదారులతో కుమ్మక్కైనట్లు అర్థమవుతోంది...కబ్జా విషయమై అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న గ్రామస్తులను విలేకరులు ప్రశ్నించగా గత మూడు సంవత్సరాల క్రితం అటవి ప్రాంతంలో చెట్లు నరికివేసి చదును చేస్తున్న విషయాన్ని అటవి శాఖ అధికారులు గుర్తించి అటవి ప్రాంతానికి వచ్చి కబ్జా దారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు కందకాలు సైతం త్రవ్వి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ, అటవి అధికారుల జాయింట్ సర్వే చేయించి, రెవెన్యూ భూమి అని తేలితే రెవెన్యూ వారిని సంప్రదించాలని అటవి అధికారులు వారికి సూచించడం జరిగింది. ఇక అప్పటి నుంచి అటవి అధికారులు ఆ ప్రాంతం వైపు వెళ్లిన దాఖలాలు లేవు. దీంతో అక్రమార్కులు అటవి భూమిని అన్యాక్రాంతం చేసే పనిలో ఉన్నారు. అటవీ ప్రాంతం అన్యాక్రాంతం చేసే పనిలో భాగంగా చెట్లు నరికే తంతు మాత్రం కొనసాగుతోంది. ఇప్పటికైన అటవి శాఖ ఉన్నత అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి ఉమ్మడి సర్వే నిర్వహించి, అడవి ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చెట్లు నరక కుండా చూడాల్సిన బాధ్యత అటవీశాఖ అధికారులపై ఉందని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు.





# నలుగురికి డెంగీ

### ఒకరి పరిస్థితి విషమం

**పాల్వంచ జూలై 12. (ప్రజా జ్యోతి)** పాల్వంచ మండల కేంద్రం భవానిపేట గ్రామపంచాయతీ కిసాన్ నగర్ లో డెంగి కలకలం.. ఇప్పటివరకు 13 మంది అనుమానితులను పరీక్షించగా నలుగురికి డెంగీ పాజిటివ్ గా నిర్ధారణ అయిందని మండల వైద్యాధికారి ఆదర్శ్ తెలిపారు. వారిలో ఒకరికి పరిస్థితి విషమంగా ఉండడంతో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మిగిలిన బాధితులకు గ్రామంలోని వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యాధికారి సూచించారు.



## ఘనంగా తొట్టెల ఊరేగింపు

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూలై 12** బిబిపెట్ మండల కేంద్రంలో శివశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మవారి తొట్టెల ఊరేగింపును భాజా భజంత్రీలతో డప్పు మైలాలతో పోతరాజు ఆటలతో ఘనంగా ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శివశక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.






## అటవీ భూమి ఆక్రమణ

### మాచారెడ్డి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ స్వప్న

కామారెడ్డి ప్రతినిధి జూలై 12. (ప్రజాజ్యోతి) మాచారెడ్డి మండల కేంద్రంలోని అక్కాపూర్ గ్రామ శివారులో ఐదుగురు వ్యక్తులు అటవీ ప్రాంతంలోని భూమిని అక్రమంగా చదును చేసి నారు వేయడానికి మడులు కట్టి చదును చేశారు. ఇట్టి విషయాన్ని గమనించిన స్థానిక బీట్ ఆఫీసర్ స్వప్న స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేసి ఎవరైనా చెట్లు నరికిన అక్రమంగా భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం పై దర్యాప్తు చేయబడునని తెలిపారు.

# కల్తీ ఆయిల్‌కు .. కామారెడ్డి అడ్డా



**వేరుసెనగ, కొబ్బరినూనె, పొద్దుతిరుగుడు**
**నూనెల వినియోగం ఎక్కువ**
**వేరుశెనగ నూనెలో పామోలిన్**
**పొద్దుతిరుగుడులో పామోలిన్, రిఫైన్డ్‌కాటన్ సీడ్ ఆయిల్ మిశ్రమం**
**ప్రజల ప్రాణాలతో చెలగాటం**
**అధికారుల తనిఖీలేవి?**
**పట్టించుకోని యంత్రాంగం**

**కామారెడ్డి ప్రతినిధి జూలై 12. (ప్రజాజ్యోతి)**

నిత్య జీవితంలో వంటనూనె ఒక అలవాటుగా మారిపోయింది. ఈ యొక్క నూనె ద్రవపదార్థం లేనిదే ఏ యొక్క పదార్థం కూడా తయారు చేయని వైనం, రుచికి, వేపుడికి, పచ్చర్లకి, చిన్నపిల్లలు ఇష్టపడే కిరాణా షాపులలో దొరికే పిండి పదార్థాలను సైతం వదలని ఈ కల్తీ నూనెలు, ముఖ్యంగా ప్రజలందరూ ఆధారంగా ఆనందంగా జరుపుకునే ఈ ఏకాదశి పండగ రోజు పిండి వంటలు చేసుకోవడం పరిపాటి. ఇలాంటి సందర్భాన్ని కల్తీ మాఫియా ఒక ముఠా లా తయారై, బ్రాండ్ల పేర్లతో ఉన్న నూనెలను కూడా సైతం వదలడం లేదు...? అదేవిధంగా ఆయిల్ మాఫియా మనిషి ప్రభావం పై ఆరోగ్య క్షిణతపై ప్రభావం చూపుతుందని పదేపదే డాక్టర్లు చెప్పడం విశేషం. అయినా ఈ యొక్క కల్తీపై అధికారులు కన్నెత్తి కూడా చూడని వైనం. అదేవిధంగా రాష్ట్రంలో ప్రజల ఆహారపుటలవాట్లు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా కొవిడ్ బారిన పడి, ఉపశమనం పొందిన వారిలో చాలామందికి రుచి సరిగా తెలియడం లేదు. దాంతో నూనెలను అధికంగా వాడే వంటకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వేయించిన పదార్థాల కోసం హెూటళ్లను ఆశ్రయించే వారి సంఖ్య భారీగా పెరిగింది. ఇదే అదనుగా కొన్ని చోట్ల వంట నూనెల్లో కల్తీ జరుగుతోంది. ఈ పరిణామం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి....!

విదేశాల నుంచి వచ్చే నూనెను మన రాష్ట్రంలోని రీప్యాకింగ్ సంస్థలు ప్యాకెట్లు, డబ్బాల రూపంలో మార్చి, మార్కెటింగ్ చేస్తున్నాయి. ఇలాంటి పరిశ్రమలు ఎక్కువగా ఆంధ్ర ప్రాంతంలో నరసరావుపేట, కడప, కర్నూలు, కాకినాడ, అనంతపురంతో ప్రస్తుతం కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఉమ్మడి నిజామాబాద్ ప్రాంతాలలో గుట్టుచప్పుడు కాకుండా రహస్యంగా కల్తీ నూనెలు తయారు చేస్తున్నట్లు సమాచారం. వినియోగదారులతోపాటు చిరువ్యాపారులకు విక్రయిస్తున్న కొన్ని నూనెల్లో కల్తీ అధికంగా జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగదారులకు అమ్మే ఆయిల్ రీసైకిల్ లేకుండా, రీ ప్యాకింగ్ లేకుండా, లూస్ ఆయిల్ అమ్మకుండా, ఎక్స్పైరీ డేట్ లేకుండా అమ్మకూడదని ప్రభుత్వ నిబంధనలు తుంగలో పెట్టుతున్న వైనం.కామారెడ్డి లో రీప్యాకింగ్, లోకల్ బ్రాండ్ల పరిశ్రమల నుంచి అనేక విధాలుగా పెద్ద పెద్ద బ్రాండ్ల పేర్లతో నకిలీ ఆయిల్ విక్రయిస్తున్నట్లు ఆరోపణలు.?

## వీటిలో 10% నూనెలో నాణ్యత లేదని రిపోర్టులు..?

వస్తున్నాయని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్ డాక్టర్ జగదీశ్వరి గతంలో తెలిపారు.వేరుసెనగ, కొబ్బరి, పొద్దుతిరుగుడు. సాధారణంగా రాష్ట్రంలో వేరుసెనగ, కొబ్బరినూనె, పొద్దుతిరుగుడు నూనెలను అధికంగా వాడుతున్నారు. వీటి ధరలూ ఎక్కువగా ఉంటాయి. ఈ మూడు రకాల నూనెల్లోనే కల్తీ ఎక్కువగా జరుగుతోంది. ధర తక్కువగా ఉండే పామోలిన్ నూనెను కలుపుతున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారి చెప్పకనే చెబుతున్నారు. అనడంలో అతిశయోక్తి లేదు? వేరుశెనగ నూనెలో పామోలిన్, సూపర్‌వోలిన్ (పామోలిన్‌ను రిఫైన్డ్ చేస్తే వచ్చేది), రిఫైన్డ్ కాటన్ సీడ్ ఆయిల్ (పత్తి విత్తనాల నుంచి తయారు చేసేది)ను కలిపేస్తున్నారు. పొద్దుతిరుగుడు నూనెలోనూ పామోలిన్, రిఫైన్డ్‌కాటన్ సీడ్ ఆయిల్ మిశ్రమం చేస్తున్నారు.

## కొబ్బరి నూనెలోనూ పామోలిన్ కలుపుతున్నారు...!

రాష్ట్రంలో చాలాచోట్ల హెూటళ్లు, టిఫెన్ సెంటర్లు, బజ్జీల కొట్లు, నూడుల్స్, గోబీ సెంటర్లు, చికెన్ బిర్యానీ విక్రయ కేంద్రాల్లో ఇలాంటి నూనెల వాడకం ఎక్కువగా ఉంది. ఒకసారి వాడిన నూనె మరోసారి వాడకూడదు. కానీ... చిరు వ్యాపారుల్లో కొందరు ఆర్థిక పరిస్థితులు, స్వలాభం కోసం పదేపదే ఆయిల్‌ను వేడి చేస్తూ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. ఈ చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నాయి.

## మన వంటకాల్లో ఎక్కువగా ఉపయోగించేది...?

నూనె కొన్ని రోజులుగా వంట నూనె ధరలు విపరీతంగా పెరిగిపోగా, ఇప్పుడు ధరలు దిగి వచ్చాయి. లీటర్ వంటనూనె ప్యాకెట్ దాదాపు రూ.120 నుంచి రూ.150లోపే ఉంది. ధర ఎంత ఉన్నా కొనడం మాత్రం తప్పనిసరి. ఎందుకంటే నూనె లేనిదే వంటలు చేయలేము. ఒక వైపు ధరలు మండిపోతుంటే.మరో వైపు కల్తీ నూనెలు మార్కెట్లోకి వచ్చి చేరుతున్నాయి. నకిలీ వంట నూనెలు అమ్ముతూ ప్రాణాలతో చెలగాటమా డుతున్నారు. మోసగాళ్లు. అవసరాలను ఆసరా చేసుకుని కొందరు మోసగాళ్లు కల్తీ నూనెలు తయారు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం ఆహార పదార్థాల్లో కల్తీ అనేది ప్రధాన సమస్యగా మారింది. కల్తీకి ఎంత చెక్ పెట్టినా ఏదో విధంగా మార్కెట్లోకి వస్తూనే ఉన్నాయి.

## ఆహార కల్తీ మనకు తెలియకుండానే..?

పలు రోగాలు దరి చేరుతున్నాయి. ఇలాంటి కల్తీ నూనె వల్ల ఎన్నో రోగాలు చుట్టుముట్టి ఆస్పత్రుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి వస్తుంది. అయితే నూనె కల్తీ ఉందా..? లేదా అనేది తెలుసుకోవడం ముఖ్యం. మన ఇంట్లోనే చిన్నపాటి ట్రిక్ వల్ల వంటల్లో నూనె కల్తీదా..? మంచిదా..? అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రధానంగా వంటనూనెలో ట్రై ఆర్థో క్రెసిల్ ఫాస్ఫేట్ అనే రసాయనాన్ని ఉపయోగించి కల్తీ చేస్తారని ఫుడ్ సెఫ్టీ అండ్ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఐ) చెబుతోంది. ఇది ప్రధానంగా ఫాస్పరస్‌ను కలిగిన పెస్టిసైడ్.

## రెండు చుక్కల కెమికల్ ఆయిల్ 200 లీటర్ ఆయిల్ తయారు..?

ఈ రహస్యమైన ఆయిల్ కెమికల్ రెండు చుక్కల డ్రాప్ సుమారు బ్యారెల్ 200 లీటర్ల క్రూడ్ ఆయిల్ తయారవడం జరుగుతుందని గుట్టు చప్పుడు కాకుండా దీనిని రిఫైండ్ ఆయిల్ గా మార్చుతున్నారని సమాచారం? ఇది వాడడం వల్ల నాడీవ్యవస్థపై తీవ్ర ప్రభావం..?ఇలాంటి నూనెలు వాడినచో పక్షవాతం తదితర రోగాలకు దారితీస్తుందని అంటున్నారు.

## కల్తీని గుర్తించడం ఎలా..?

మీరు వాడే వంట నూనెలో ట్రై-ఆర్థో-క్రెసిల్-ఫాస్ఫేట్ ఉంది అని తేలినట్లయితే అది కల్తీ అని అర్థం. నూనెలో అది ఉందో లేదో తెలుసుకోవాలంటే, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కూడా సాధ్యం కావడం లేదు అని చెప్పవచ్చు.? స్వచ్ఛమైన ఆయిల్ వేడి చేసిన చో అదే నూనె రంగు మారి ఎరుపు రంగు మారితే అది కల్తీ అయినట్లు అర్థం చేసుకోవచ్చు. దీనిని బట్టి చెక్ చేసుకుంటే మీరు వాడే నూనె కల్తీదా..? ఒరిజినలా..? అనేది సులభంగా గుర్తించవచ్చు.

## చిరు వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నాం..?

కమిషనర్,రాష్ట్ర ఆహార భద్రత, కుటుంబ సంక్షేమ శాఖల కమిషనర్ కల్తీ నూనె నిరోధానికి ఒకసారి వాడిన నూనెను మరోసారి వాడ కుండా ఉండేందుకు చిరు వ్యాపారులకు, గృహ అవసరాల వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రత్యేక చర్యలూ తీసుకుంటున్నాం. అనడం మట్టుకేనా..? కార్యచరణ ఆచరణలో పెట్టాలన్న ఆలోచన అదే విధంగా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సదురుద్దేశం సంబంధిత అధికార యంత్రాంగానికి లేకపోలేదు,అధికారులు చెప్పే నిజాలు, శాంపిల్ సేకరించాం ల్యాబ్ పంపించాం నివేదికలు రావాల్సి ఉంది. తదుపరి చర్యలు తీసుకుంటాం ఇది కామన్ మాటే, చర్యలు దేవుడెరుగు, ప్రజలు కూడా ఆహార పదార్థాల నాణ్యతపై తయారీదారుల వద్ద ఆరా తీస్తుంటే వారిలో మార్పు వస్తుంది. అని అనడం మట్టికేనా ఈ కల్తీ మాఫియా పై చర్యలు తీసుకోవాల్సిందే అని ప్రజలు కోరుతున్నారు.

